క్లుప్తంగా

కోటీశ్వరులుగా మారాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

భానుపురి : మహిళలు కోటీశ్వరులుగా మారాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మహిళలకు నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అలీప్ సెక్రటరీ పద్మజకృపాకర్, డీఆర్‌డీఓ అప్పారావు, ఏపీడీ సురేష్, లక్ష్మీనారాయణ, డీబీఎం, ఏపీఎంలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ధర్నా కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్ : ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను నిరసిస్తూ, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కమిటీ బాధ్యులు ముప్పాని కృష్ణారెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పుప్పాల వీరన్న, సింహాద్రి, రవి, వేణు, ప్రతాప్, వెంకటేశ్వర్లు, పుప్పాల రవికుమార్, రేపాక లింగయ్య, యాకయ్య, యోగానంద చారి, వెంకటేశ్వర్లు, జానయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చేతి సంచులు ఉపయోగించాలి


పాఠశాలలో చేతి సంచులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించడానికి చేతి సంచులను ఉపయోగించాలని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిండగ నరసయ్య అన్నారు. గురువారం దోసపహాడ్ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వస్తువుల నివారణ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మామిడి వెంకన్న, కళ్యాణి, గ్రామస్తులు నాగయ్య, శ్రీను, వెంకన్న, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన


వెంపటి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ దయానందం

తిరుమలగిరి : తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ దయానందం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న 288 మంది విద్యార్థుల సంఖ్యను చూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ నరసమ్మ, ఉపాధ్యాయులు ఎల్లయ్య, ఆంజనేయులు, రవీందర్, కృష్ణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు


ఆత్మకూర్‌లో మానవహారం నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు


నాగారం ఎక్స్‌రోడ్డులో మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు


తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్, ఐసీడీఎస్, రెవెన్యూ అధికారులు


పెన్‌పహాడ్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

తిరుమలగిరి : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని తహసీల్దార్ దయానందం అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐ నరసింహారావు, ఎస్‌ఐ రుద్ర కాంత్ కుమార్, సీడీపీఓ శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ నికోలస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాల బారిన పడొద్దు

తిరుమలగిరి: యువత మాదకద్రవ్యాల బారిన పడొద్దని డాక్టర్ లింగమూర్తి అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓలు రవి కుమార్, తాడూరి వెంకన్న, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, ఫార్మసిస్ట్ శోభారాణి పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఐసీడీఎస్ అధికారులు పిలుపునిచ్చారు. గురువారం మద్దిరాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్‌ను డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలని ఎస్‌ఐ గోపికృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వప్న, ఏఎస్‌ఐ రాములు, పీడీ రవికుమార్, ఉపాధ్యాయులు ఆనంద భాస్కర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్


మాట్లాడుతున్న ఫర్హీన్ కౌసర్

చివ్వెంల : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్ అన్నారు. గురువారం ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, డీఎల్ఎస్ఏ నామినేటెడ్ సభ్యులు అల్లంనేని వెంకటేశ్వర్‌రావు, గుంటూరు మధు, నల్లపాటి మమత, డిఫెన్స్ కౌన్సిల్స్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, పెండెం వాణి, న్యాయవాదులు శశిధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నాగారం ఎక్స్‌రోడ్డులో అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి

కార్యక్రమంలో మండల విద్యాధికారి దారాసింగ్, మండల వైద్యాధికారి మమత, ఎంపీడీఓ హసీం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

అర్వపల్లి : మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని మండల వైద్యాధికారి బి. నగేష్ ప్రజలకు సూచించారు. గురువారం కాసర్లపహాడ్ గ్రామంలో మాదకద్రవ్యాల నిరోధంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, ఆశా కార్యకర్త పగిళ్ల విజయతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం నాగారం ఎక్స్ రోడ్డులో పోలీస్ శాఖ, వైద్యశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, ఎంపీడీఓ మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఎస్‌ఐ ఐలయ్య, డాక్టర్ నాగరాజు, ప్రిన్సిపల్ చంద్రబాబు పాల్గొన్నారు.


మద్దిరాలలో విద్యార్థులతో ర్యాలీ..


తిరుమలగిరిలో ర్యాలీ..


అర్వపల్లి : అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట అర్బన్ : దోమల పెరుగుదలతో ప్రబలే డెంగీ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక 23వ వార్డు రాజీవ్ నగర్ బర్లపెంట బజార్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇళ్లలోని కూలర్లు, చెత్త తొట్లు, టైర్లలో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు. ఇళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ, దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ తిరుమలయ్య, ఏశబోయిన శ్రీను, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి అఖిల్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


మధు కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

ఆత్మకూర్ (ఎస్) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన స్నేహితుడు గునగంటి మధు కుటుంబానికి అతని క్లాస్‌మేట్స్ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన గునగంటి మధు 2004–05 సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై, చికిత్స పొందుతూ ఈ నెల 15వ తేదీన మృతి చెందాడు. మధు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అతని క్లాస్‌మేట్స్, అందరూ కలిసి రూ.85,000 జమ చేశారు. గురువారం ఈ మొత్తాన్ని మధు భార్య స్వప్న, కుమారుడు దీక్షిత్, తల్లి రాములమ్మలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మృతి చెందడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధు పదవ తరగతి క్లాస్‌మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు పెంచండి


అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎంలు) కృషి చేయాలని ఎంఈఓ బాలు నాయక్ కోరారు. గురువారం అర్వపల్లిలోని ఎమ్మార్సీలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీని ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. యూడైస్ ప్లస్‌లో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలు, తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు (పీటీఎం), పాఠశాలల్లో కల్పించిన వసతులు వంటి అంశాలను కూడా సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంలు విజయలక్ష్మి, శేఖర్, నర్సింహాచారి, ఎబెల్ శశి, పురుషోత్తం, సీఆర్‌పీలు జానయ్య, వెంకట్‌రెడ్డి, ఎల్‌డీఏ కవిత, ఏడుకొండలుతో పాటు పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

- ఎస్పీ కె. నరసింహ


మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్ : అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ కె.నరసింహ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పోలీసు అధికారి పటిష్టంగా పని చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో స్థానిక పోలీసు అధికారుల ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలని, వేగంగా పోలీసు సేవలు అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమీక్షలో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదులపై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడీ షీటర్స్‌పై నిఘా, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామేల్


ఎర్రపహాడ్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, అలాగే ఎర్రపహాడ్‌లో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వర్గ విభేదాలకు తావులేకుండా సమష్టిగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, పొల్వాయి నాగరాజు, పసుల అశోక్, చురుకంటి చంద్రారెడ్డి, గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రు, కట్ట మల్లారెడ్డి, జటంగి గణేష్, బంటు బద్రి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీలో ప్రజలు స్వేచ్ఛ కోల్పోయారు


కొత్త బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

సూర్యాపేట : 1975లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీలో దేశంలో ప్రజలు స్వేచ్ఛా హక్కులను కోల్పోయారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు. ఇందిరమ్మ విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు నిండిన సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాడు ఇందిరమ్మ పాలనలో ప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగితే, నేడు మోదీ అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఇఫ్ట్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఇఫ్ట్యూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, జిల్ల ఉదయగిరి, కంచనపల్లి సైదులు, పోలేబోయిన కిరణ్, రంగారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో నిరసన

అర్వపల్లి : ఎమర్జెన్సీ కాలానికి 50 ఏళ్లు నిండిన సందర్భంగా గురువారం జాజిరెడ్డిగూడెంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి, నేటి ప్రధాని మోదీ అప్రకటిత ఎమర్జెన్సీకి ఎటువంటి తేడా లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు పోలెబోయిన పెదలింగయ్య, గ్రామ కార్యదర్శి వడకాల బయ్యన్న, పోలెబోయిన మధుకర్, రమేష్, వీరయ్య, రాములు, దామోదర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- పటేల్ రమేష్ రెడ్డి


మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయలతో కడితే మూడు సంవత్సరాలకే కూలిపోయిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో రైతుల సంక్షేమం కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయలేదన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ పూర రాంమూర్తియాదవ్, ధరావత్ వెంకన్న, ఫరూక్, నేరేళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యదర్శి శ్రీనివాసరావుకు సన్మానం


శ్రీనివాసరావును సన్మానిస్తున్న కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో గ్రేడ్ 2 కార్యదర్శిగా పనిచేస్తూ, గ్రేడ్ 1 కార్యదర్శిగా జగిత్యాలకు బదిలీపై వెళ్తున్న డి. శ్రీనివాసరావును గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మార్కెట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి కేఎస్ శర్మ, ఉన్నత శ్రేణి కార్యదర్శి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, పీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ చింతమల్ల రమేష్, నాయకులు పందిరి మల్లేష్, యూడీసీ కాశీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, కమీషన్ దారులు, దడువాయిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తిరుమలగిరి : మద్దిరాల మండల కేంద్రానికి చెందిన ఆలకుంట్ల శోభ, మామిండ్లమడవ గ్రామానికి చెందిన బానోత్ గాయత్రి అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, వారికి ఆర్థిక సహాయం మంజూరైంది. ఆలకుంట్ల శోభకు రూ. 28,000, బానోత్ గాయత్రికి రూ.11, 500 మంజూరవగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూర్తి కృష్ణమూర్తి, చామకూరి శ్రీనివాస్, నలమాస ఉపేందర్, వల్లపు రమేష్, సుల్తాన్ నరేష్, కసనబోయిన లింగయ్య, దండెంపల్లి ఉమేష్, వీరయ్య, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా నిలుస్తుందని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి అన్నారు. గురువారం తిమ్మాపురం గ్రామానికి చెందిన బింగి మహేష్‌కు ఎమ్మెల్యే మందుల సామేల్ ద్వారా మంజూరైన రూ. 40,000 సీఎం సహాయ నిధి చెక్కును మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ గుడిపల్లి వెంకట్‌రెడ్డి, గోలి కోటిరెడ్డి, కొణతం కరుణాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నల్లగుంట్ల నాగేందర్, బాలరాజు పాల్గొన్నారు.

ఉద్యమకారుల నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అర్వపల్లిలో గురువారం సంక్షేమ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా కొణతం కరుణాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడిగా దడిపల్లి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా కుంభం మధు, సహాయ కార్యదర్శిగా ఆడెపు సోమయ్య, కోశాధికారిగా చెన్నబోయిన శివన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ దిర్శనపు కృష్ణమూర్తి, కుదురుపాక ఉదయ్, లింగంపల్లి రమణ, సూరారపు వెంకటాద్రి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అంచెలంచెలుగా అమలు

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆరు గ్యారంటీలను అంచెలంచెలుగా అమలు చేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టున్యాయవాది దరూరి యోగానందచారి అన్నారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత 18 నెలల పాలనలో 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, సన్నధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లింపు, ఎకరాకు రూ. 6 వేలు రైతుభరోసా చెల్లింపు, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల అమలు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం వంటి వివిధ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులకు గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆర్థికసాయం అందజేశారు. చిల్పకుంట్లలో కొన్ని రోజుల క్రితం పంతం పరశురాములు–సుభద్ర దంపతులు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. ఆ చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం రూ.9,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి బృందం కళాజాత

అర్వపల్లి : తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ వెన్నెల నాగరాజు కోరారు. గురువారం రామన్నగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటా–పాటలతో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సైదులు, లక్ష్మి, శ్రవణ్, మేడిపల్లి వేణు, ప్రియాంక, ప్రియదర్శిని, స్రవంతి, శిరీష పాల్గొన్నారు.

వెంకటకృష్ణ ఆశయాలను కొనసాగించాలి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట: విప్లవ ఉద్యమానికి వన్నెతెచ్చిన నాయకుడు దుగ్గంపూడి వెంకటకృష్ణ (డీవీకే) అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. గురువారం వెంకటకృష్ణ మూడవ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారాసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత, పార్టీ డివిజన్ నాయకులు నవీన్ రెడ్డి, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, మోహన్, సత్తి రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న యాతాకుల రాజన్నమాదిగ

ఆత్మకూర్(ఎస్) : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి, వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ పిలుపునిచ్చారు. గురువారం నెమ్మికల్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మంద కృష్ణమాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి ఫలితాలు సాధించుకున్నామని అన్నారు. అన్ని గ్రామాలలో జూలై 7 నుంచి 31 వరకు ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, గంటా భిక్షపతి మాదిగ, మారేపల్లి జగన్ మాదిగ, బొల్లెపాక చిరంజీవి మాదిగ, కార్తీక్ మాదిగ, మహేష్ మాదిగ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుకు రూ.30వేలు విరాళం


విరాళం అందజేస్తున్న అంబటి శ్రీనివాస్

తిరుమలగిరి : నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ ఆవాసం కొత్తతండాకు వెళ్లే దారి గుంతలమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, రోడ్డు మరమ్మతుల కోసం గురువారం రూ. 30,000 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తతండా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల పరిశీలన

చివ్వెంల : ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని తిమ్మాపురం, తుల్జారావుపేట గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా దరఖాస్తు చేసుకున్న ఆయా గ్రామాల రైతుల భూములను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, శ్రావణి పాల్గొన్నారు.